బర్కత్‌పుర నివాసి స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా ఇంగ్లాండ్ నుంచి నగరానికి వచ్చిన సందర్భంగా ఎయిర్‌పోర్టులో అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఇంగ్లిష్ చానల్‌ను ఈదినందుకు ఆమెను తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు సతీశ్ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
– కాచిగూడ, జూలై 7

మహిళపై లైంగిక దాడికి యత్నం.. వ్యక్తి అరెస్ట్

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 7: కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో ఒంటరిగా ఉన్న మహిళపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. నర్సాపూర్ సమీపంలోని కేశంపేటకు చెందిన ఓ మహిళ (30) కుటుంబంలో గొడవలు జరగడంతో.. మనస్తాపంతో నాలుగు రోజుల కిందట తన ఏడేళ్ల బాలుడిని తీసుకొని ఆర్టీసీ ఫ్రీ బస్‌లో కేపీహెచ్‌బీ కాలనీకి చేరుకున్నది. నాలుగు రోజులుగా అక్కడే పరిసరాల్లో ఉంటున్నది. ఇదిలా ఉండగా.. శంషీగూడ నివాసి బంటి ఆటోడ్రైవర్. తాగిన మత్తులో ఉన్న అతడు ఒంటరిగా కనిపించిన ఆ మహిళపై అఘాయిత్యానికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో స్థానికులు గమనించి.. అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధిత మహిళ సోదరుడికి సమాచారం అందించి.. కౌన్సెలింగ్ తర్వాత ఆమెను ఇంటికి పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మరో విద్యార్థికి గాయాలు

బడంగ్‌పేట, జూలై 7: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. టీకేఆర్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంశీ, అతడి స్నేహితుడు అభినవ్ కలిసి ఓ శుభకార్యానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా జిల్లెలగూడ వద్ద వీరి వాహనం అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. అభినవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం రాత్రి రెండు గంటల సమయంలో జరిగినట్టు స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

నాగోల్ పరిధిలో భారీ చోరీ

గేటెడ్ కమ్యూనిటీలోకి చొరబడ్డ దొంగలు

40 తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదు అపహరణ

గోల్డెన్ లీవ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో దొంగతనం జరిగిన విల్లా

మన్సూరాబాద్, జూలై 7: దుండగులు తాళం వేసి ఉన్న ఇండ్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్.సుధీర్‌కృష్ణ కథనం ప్రకారం.. నాగోల్, జైపురికాలనీ సమీపంలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా నం. 89లో పురుషోత్తంరెడ్డి, విల్లా నం. 22లో నర్సింహారెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నారు. పురుషోత్తంరెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లాడు. నర్సింహారెడ్డి సైతం కుటుంబసభ్యులతో కలిసి తన స్వగ్రామమైన నార్కెట్‌పల్లికి వెళ్లాడు. కాగా, శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత గోల్డెన్ లీవ్స్ విల్లాస్‌లోకి దుండగులు ప్రవేశించారు. పురుషోత్తంరెడ్డికి చెందిన విల్లా నం. 89 ఇంటి తాళం పగులగొట్టి, లోనికి ప్రవేశించారు. ఆ ఇంట్లో ఉన్న 40 తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదును దోచుకెళ్లారు. అదేవిధంగా.. విల్లా నం. 22 తాళం కూడా పగులగొట్టిన దుండగులు.. ఆ ఇంట్లోకి ప్రవేశించారు. ఆ ఇంట్లో దొంగలకు నగలు దొరకలేదు. ఉదయం ఆ ఇంటిలో పని చేసేందుకు వచ్చిన పని మనిషి వచ్చింది. పురుషోత్తంరెడ్డి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి.. వెంటనే యజమానికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చింది. హుటాహుటిన ఇంటికి చేరుకున్న పురుషోత్తంరెడ్డి.. ఇంట్లో దాచిన బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. పురుషోత్తంరెడ్డి భార్య హేమలతారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గేటెడ్ కమ్యూనిటీలో అమర్చిన సీసీటీవీ కెమెరాలు పని చేయడంలేదని పోలీసులు గుర్తించారు. ఓ విల్లాకు చెందిన యజమాని ఇంట్లో పని చేస్తున్న సీసీ టీవీ కెమెరాలను పరిశీలించగా.. అర్ధరాత్రి వేళ నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు గేటెడ్ కమ్యూనిటీలోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. చోరీకి పాల్పడింది పార్థీ గ్యాంగ్ అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ కృష్ణయ్య ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇంటి తాళాలు పగులగొట్టి ..

4 తులాల బంగారు నగలు, 2లక్షల నగదు అపహరణ

పీర్జాదిగూడ, జూలై 7: దైవ దర్శనానికి వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగులగొట్టిన దుండగులు రూ.3 లక్షల విలువజేసే బంగారు నగలు, సుమారు రూ.2లక్షల నగదు, 40 తులాల వెండి వస్తువులు దొంగిలించారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బోడుప్పల్ గ్రీన్‌సిటీ కాలనీలో నివాసముంటున్న రమేశ్ మెటీరియల్ కాంట్రాక్టర్. ఈ నెల 3న కుటుంబసభ్యులతో కలిసి అరుణాచల పుణ్యక్షేత్రం దైవదర్శనానికి వెళ్లాడు. తిరిగి ఆదివారం తెల్లవారు జామున వచ్చి చూడగా.. ఇంటి తాళం పగులగొట్టి ఉన్నది. ఇంట్లోకి వెళ్లి చూడగా.. బీరువాలో దాచిన రూ.3లక్షల విలువైన 4 తులాల బంగారు నగలు, సుమారు రూ.2 లక్షల నగదు, 40 తులాల వెండి వస్తువులు కనిపించలేదు. బాధితుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నగరంలో తలదాచుకుంటున్న..

దంపతులను అరెస్ట్ చేసిన జమ్మూకశ్మీర్ పోలీసులు

వెంగళరావునగర్, జూలై 7: జమ్మూకశ్మీర్‌లో ఓ మహిళపై జరిగిన లైంగిక దాడి కేసును ఎదుర్కొంటున్న దంపతులను ఆదివారం అక్కడి పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌కు చెందిన ఫర్నిచర్ వ్యాపారి బిలాల్ అహ్మద్, జాసియా ఫరూఖ్ అక్కడ ఓ మహిళపై జరిగిన లైంగికదాడి కేసులో నిందితులుగా ఉన్నారు. ఈకేసు తర్వాత అక్కడి నుంచి పారిపోయి వచ్చిన ఈ దంపతులు హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలోని ఓ ఇంట్లో 3 నెలలుగా అద్దెకు ఉంటున్నారు. వీరి సమాచారం అందుకున్న జమ్మూకశ్మీర్ పోలీసులు రాష్ట్ర పోలీసుల సహకారంతో హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆదివారం మధురానగర్ పోలీసుల సహకారంతో నిందితులైన దంపతులిద్దరిని అరెస్టు చేశారు. నిందితులను తొలుత ఇక్కడి కోర్టులో హాజరుపర్చి.. కోర్టు అనుమతితో తిరిగి జమ్మూకశ్మీర్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

'సీతంబాయి పొలం' పుస్తకావిష్కరణ

సిటీబ్యూరో: తెలంగాణకు చెందిన ప్రముఖ కథా రచయిత, సీనియర్ పాత్రికేయుడు ఎ.ఎం.అయోధ్యారెడ్డి తాజా కథల సంపుటి 'సీతంబాయి పొలం' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం గచ్చిబౌలి పరిధిలోని గోపన్‌పల్లి జర్నలిస్టు కాలనీకి చెందిన సొసైటీ కార్యాలయంలో జరిగింది. ప్రముఖ కథా రచయిత, సీనియర్ పాత్రికేయుడు, పూర్వ నవ్య వీక్లీ సంపాదకుడు ఏ.ఎస్. జగన్నాథ శర్మ కార్యక్రమానికి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్థానిక జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరైన అయోధ్యారెడ్డి కథా రచయితగా తన సుదీర్ఘ ప్రయాణంలోని అనుభవాలను వెల్లడించారు.

నేడు డీఎఫ్ఐ బాధితులతో సమావేశం

సీసీఎస్ డీసీపీ శ్వేత

సిటీబ్యూరో, జూలై 7(నమస్తే తెలంగాణ): సీసీఎస్‌లో నమోదైన ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ (డీఎఫ్ఐ)కు సంబంధించిన కేసుపై బాధితులతో సోమవారం సీసీఎస్ భవనంలోని ఐదో అంతస్తులో సమావేశం కానున్నట్లు డీసీపీ శ్వేత తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమావేశం జరుగుతుందని, బాధితులు ఈ సమావేశానికి హాజరుకావాలని డీసీపీ కోరారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

భార్య మృతి, భర్తకు గాయాలు

దుండిగల్, జూలై 7: వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె భర్త స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన చాకలి భూమయ్య, నాగమణి(38) దంపతులు. బతుకు దెరువు కోసం సంగారెడ్డి జిల్లాకు వలసొచ్చి ఐడీఏ బొల్లారంలోని ప్రైవేట్ సమీపంలో ఉన్న సాయిపూజ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటూ రోజు వారీ కూలీలుగా ఉపాధి పొందుతున్నారు. శనివారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రాంతంలో బంధువుల ఇంట్లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన భూమయ్య, నాగమణి తమ ద్విచక్ర వాహనంపై తిరుగు పయణమయ్యారు. వీరు ఖాజిపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలోని టీ పాయింట్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న నాగమణి ఒక్కసారిగా ఎగిరి రోడ్డుపై పడగా, ఆమె పైనుంచి టిప్పర్ దూసుకువెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. భూమయ్య స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను సూరారం ప్రాంతానికి చెందిన ప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు.

లారీని ఢీ కొట్టిన డీసీఎం

డీసీఎం డ్రైవర్ మృతి

ప్రమాదంలో మరణించిన డ్రైవర్

దుండిగల్, జూలై 7: ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం క్యాబిన్ పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా.. అందులో చిక్కుకున్న డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యూపీకి చెందిన డీసీఎం వాహనం పఠాన్‌చెరు టోల్‌గేట్ వద్ద ఔటర్‌రింగ్ రోడ్డు ఎక్కి.. దుండిగల్ టోల్‌గేట్ వైపు వెళ్తుంది. మల్లంపేట వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, డీసీఎం డ్రైవర్ ఆ క్యాబిన్‌లోనే చిక్కుకుని దుర్మరణం చెందాడు. అయితే, డ్రైవర్‌కు సంబంధించిన వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 30 ఏండ్లు ఉంటుందని చెప్పారు.

ఔటర్‌రింగ్ రోడ్డుపై లారీ బోల్తా

కీసర, జూలై 7; కీసర ఔటర్‌రింగ్ రోడ్డు పైనుంచి లారీ బోల్తా పడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్ నుంచి నెల్లూరుకు టైల్స్‌తో నిండు లారీ వస్తోంది. ఆదివారం తెల్లవారుజామున శామీర్‌పేట మీదుగా కీసర నుంచి ఘట్‌కేసర్ వైపు లారీ వెళ్తోంది. కీసర యాద్గార్‌పల్లి ఔటర్‌రింగ్ రోడ్డుపై డ్రైవర్ నిద్రమత్తు, నిర్లక్ష్యంతో లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదం తెలుసుకున్న యాద్గార్‌పల్లి ప్రజలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న లారీ డ్రైవర్, క్లీనర్‌ను సురక్షితంగా బయటకు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్ సోహెల్, క్లీనర్ సాహిద్‌ను చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కీసర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో ..

కుత్బుల్లాపూర్, జూలై 7:అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. మేడ్చల్ కేఎల్ఆర్ విజయనగర్ ప్రాంతానికి చెందిన బానోతు రాజేశ్‌కుమార్(28) వృత్తిరీత్యా డ్రైవర్‌గా కొంపల్లిలోని అపర్ణ ఫాంగ్రోస్‌కు చెందిన సంజయ్ అగర్వాల్ వద్ద పని చేస్తున్నాడు. శనివారం రోజు మాదిరిగానే పనికి వెళ్లి రాత్రి ఇంటికి రాలేదు. ఇంట్లో వారు ఫోన్ చేయగా.. సమాధానం లేకపోవడంతో అప్పుడప్పుడు ఇలాగే చేస్తుంటాడని భావించారు. కాగా, సోమవారం తెల్లవారుజామున రాజేశ్ తండ్రికి ఓ వ్యక్తి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి వెళ్లి చూడగా రాజేశ్ అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రాజేశ్ మృతిపై బాధిత కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★NSV Project Water Proofing: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో 10 సంవత్సరాల గ్యారంటీతో చేయబడును. 9618121518. NT-326021

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 7 జులై–అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్–చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్–కాశీయాత్ర, 10 డిసెంబర్–రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★విహారి న్యూ City శ్రీశైలం హైవే, కడ్తాల్ దగ్గర, DTCP RERA Apprd. ప్లాట్లు, ఫార్మ విలేజ్ మెగా టౌన్‌షిప్, RRRకి దగ్గరలో గ|| 8,459/– & EMI సౌ||, CC రోడ్లు మొ|| అన్ని Devps. తో. Ph: 9985469896. NT-325871

★బిగ్ వెంచర్ 75 ఎకరా గేటెడ్ కమ్యూనిటీ రిసార్ట్ ఫామ్ ప్లాట్స్, నియర్ యాదాద్రి ఆలేర్ ఓన్లీ 6 లాక్స్ ఫామ్‌ప్లాట్స్ రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★కల్వకుర్తి మున్సిపాలిటీ లిమిట్స్‌లో INDP ఓపెన్ ప్లాట్స్, తిరుపతి బైపాస్ రోడ్‌కు దగ్గరలో, 40' రోడ్స్ All Devps.తో, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. గజం: రూ. 15–25 వేలు. Ph: 8639201611, 9849370812. NT-334247

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★1 లక్షకే 121 గజాల ప్లాట్... పండ్ల మొక్కలతో, హైవే రోడ్‌కు 5 Km., 100 ఎకరాల మెగా వెంచర్, స్పాట్ రిజిస్ట్రేషన్, తక్కువ ధర వున్నప్పుడే కొనండి, నారాయణఖేడ్. Cont: 8500664291. NT-325865

★DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

PLOT FOR SALE

★2 వేలకే గజం.. ప్లాట్స్... యాదగిరి గుట్టకి 6 కి||మీ|| – అన్ని డెవలప్‌మెంట్స్‌తో.. 12 ప్లాట్స్ కలవు. కాటేజెస్/ గెస్ట్ హౌజ్/ ఇల్లు కట్టుకోవచ్చు.. స్పాట్ రిజి. Cont: 8008091512 NT-325875

★గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

WANTED

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

LOST

★I, Mohammed Nadeem Uddin S/o. Mohammed Naseer Uddin R/o. 19-2-21/23/55/A/30/1/B2, Basharath Nagar, Kalapather, Charminar, Hyderabad, T.S, 500053, I Have lost my Passport Bearing No: W7897630, date of issue 18-11-2022 and date of expiry is 17-11-2032, has been lost, While Travelling from Home To Xerox Shop for making photo copy. If any one found Cont- 6303686919 NT-334515

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పుట్ట రాము హత్య జరిగిన ఇల్లు సీజ్

పుట్ట రాము హత్య జరిగిన భవనాన్ని సీజ్ చేస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

జూబ్లీహిల్స్, జూలై 7: యూసుఫ్‌గూడలో పుట్ట రాము అలియాస్ సింగోటం రామన్న హత్య జరిగిన ఇంటిని ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులు సీజ్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 7న ఈ ఇంట్లో ఇమాం బీ, ఆమె కుమార్తె, మరికొంత మందితో కలిసి రామును హత్య చేశారు. ఈ కేసులోని నిందితులందరినీ అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. కాగా, ఈ హత్య అనంతరం అక్కడ జరుగుతున్న అక్రమ వ్యవహారాలపై అధికారులు దృష్టి పెట్టారు. ఖైరతాబాద్ తాసీల్దార్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఆ నివేదికను ఆర్‌డీఓకు పంపించారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ ఆర్‌డీఓ దశరథ్ సింగ్ రాథోడ్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు కలిసి ఈ నాలుగు అంతస్తుల భవనాన్ని సీజ్ చేశారు. ఎస్ఐలు రాకేశ్, గోపీ, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్ పైకి ఎక్కిన ఆర్టీసీ బస్సు

ప్రయాణికులకు గాయాలు

దుండిగల్, జూలై 7: బహదూర్‌పల్లి వద్ద జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. జీడిమెట్ల ఆర్టీసీ బస్సు డిపోకు చెందిన 272 రూట్ బస్సు ఆదివారం సాయంత్రం గండిమైసమ్మ చౌరస్తా నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తుండగా.. సూరారం కట్టమైసమ్మ చెరువు సమీపంలోకి రాగానే అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో ఆ బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 11 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని సూరారం పోలీసులు చికిత్స నిమిత్తం సమీపంలో ఆస్పత్రికి తరలించారు.

బహదూర్‌పల్లి వద్ద డివైడర్ పైకి ఎక్కిన ఆర్టీసీ బస్సు

అనాథలు, బాల కార్మికుల గుర్తింపునకు స్పెషల్ డ్రైవ్

శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల చివరి వరకు..

1098 హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు

మేడ్చల్, జూలై 7 (నమస్తే తెలంగాణ): అనాథలు, బాల కార్మికుల గుర్తింపునకు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఆపరేషన్ ముస్కాన్–10 పేరిట పిల్లల భవిత వారి భరోసాకు ఈ నెల చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో 14 ఏండ్ల లోపు ఉన్న అనాథలు, బాల కార్మికులు, నిరాశ్రయులైన పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్న బాల బాలికలు, భిక్షాటన చేస్తున్న పిల్లలను స్పెషల్ డ్రైవ్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా గుర్తించనున్నారు. గుర్తించిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడం లేదా అనాథ శరణాలయాల్లో చేర్పించనున్నట్లు శిశు సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు...

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్–10 కార్యక్రమానికి సంబంధించి చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న బాల బాలికలు, బాలికలు ఎక్కడైనా అక్రమ రవాణాకు గురవుతున్నట్లు తెలిస్తే.. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకోనున్నారు. ఈ నంబర్ 24 గంటలు పని చేస్తుందని అధికారులు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ కమిటీని శిశుసంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముందే గుర్తించిన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న వారిని గుర్తిస్తుంది. బాల కార్మికులతో పని చేయించుకుంటున్న యజమానులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నెల చివరి వరకు డ్రైవ్‌ను నిర్వహించి పిల్లలకు భరోసానిచ్చేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీలో వివిధ విభాగాల అధికారులను భాగస్వాములను చేశామని తెలిపారు.

గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు



పీర్జాదిగూడ, జూలై 7: నిషేధిత గంజాయిని అక్రమంగా తీసుకెళ్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ సాయికృష్ణనగర్ కాలనీలో నివాసం ఉంటున్న సారగండ్ల శివ(20) గంజాయికి అలవాటు పడటమే కాకుండా గత కొంత కాలంగా గంజాయిని పరిసర ప్రాంతాల వారికి విక్రయిస్తున్నాడు. ఆదివారం పీర్జాదిగూడలో వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో శివను అదుపులోని తీసుకుని విచారించగా బ్యాగులో సుమారు 150 గ్రాముల గంజాయిని, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.